ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



దేశ రక్షణకు యువత ఆర్మీలో చేరాలి

కులకచర్ల, జనవరి 16: దేశ రక్షణ కోసం యువత ఆర్మీలో చేరాలని కులకచర్ల ఎస్ఐ శ్రీశైలం అన్నారు. సోమవారం సాయంత్రం ఆర్మీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆర్మీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న వారిని, వారికుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు అమరేందర్, రాజు, సత్యం, ప్రేమ్ కుమార్, భజరంగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా పూడూరులో గంగిరెద్దుల విన్యాసాలు





పరిగిలో ముగ్గులు వేస్తున్న యువతులు

సంక్రాంతి జోష్

రంగవల్లులతో సప్తవర్ణ శోభితంగా వాకిళ్లు
బంధు మిత్రులతో కళకళలాడిన ఇళ్లు

భోగభాగ్యాలందించే భోగి... సకల శుభాలు, సౌఖ్యాలనిచ్చే సంక్రాంతి, కనువిందు చేసే కనుమ, ముచ్చటైన మూడు విశేషాల పెద్ద పండగ సంక్రాంతిని ఉమ్మడి జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటలు.. భోగిపళ్లు... ముత్యాల ముగ్గులు.. గొబ్బెమ్మలు.. పొంగే పాలు.. సన్నాయి రాగాల మధ్య డూడూ బసవన్నలు సందడి చేశారు. కొత్త అల్లుళ్లు... బంధుమిత్రుల మధ్య పండగను ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. మూడు రోజుల ముచ్చటైన పండగలో.. ప్రతి ఇంటి ముందు అందమైన రంగవల్లులు కొలువుదీరాయి. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగరవేస్తూ సంతోషంగా గడిపారు. రైతులకు పంటలు చేతికొచ్చే సమయాన మొట్టమొదటి పండగ కావడంతో రైతుల ఇళ్లల్లో పండగ వాతావరణం అంబరాన్నంటింది. ప్రతి ఇంట్లో పిండివంటలు ఘుమఘుమలాడాయి. వివిధ ప్రాంతాల్లో కోడి పందేలు కూడా నిర్వహించారు.

- వికారాబాద్/ మేడ్చల్ (ఆంధ్రజ్యోతి ప్రతినిధి), జనవరి 16



శంకర్‌పల్లిలో పతంగులు ఎగురవేస్తున్న యువకులు



కీసరలో హరిదాసు సందడి



శామీర్‌పేటలో ముగ్గులు వేస్తున్న యువతులు



కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేటలో పిండివంటలు చేస్తున్న కుటుంబ సభ్యులు



ఆమనగల్లులో ముగ్గులు వేస్తున్న యువతులు

కనుల పండువగా క్షేత్రగిరి వెంకటేశ్వరస్వామి జాతర

- అంగరంగ వైభవంగా కల్యాణోత్సవం
- పోటెత్తిన భక్తజనం



స్వామివారి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



జాతరకు పోటెత్తిన భక్తులు

మేడ్చల్ జనవరి 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : మేడ్చల్- శామీర్‌పేట మండలాల శివారులో క్షేత్రగిరి శ్రీవెంకటేశ్వరస్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. సోమవారం శ్రీస్వామివారి కల్యాణోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు. రాజబొల్లారం, మజీద్‌పూర్ గ్రామాల సర్పంచుల దంపతులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. మంగళవారం జాతరకు మేడ్చల్, శామీర్‌పేట మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు మెదక్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు తరలివచ్చారు. స్వామివారికి విశేష పూజలు, మొక్కుబడి సేవలు నిర్వహించారు. భక్తులతో క్షేత్రగిరి కోలాహలంగా మారింది. మేడ్చల్-శామీర్‌పేట రోడ్డు నుంచి క్షేత్రగిరిపై వరకు భక్తుల రద్దీ నెలకొంది. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలన

మూడుచింతలపల్లి, జనవరి 16: మండలంలోని లక్ష్మాపూర్‌లో ఉన్న పెద్దచెరువు పక్కన పార్కు ఏర్పాటుకు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండలంలోనే పెద్దచెరువు చెరువు పరిసర ప్రాంతాలు, పక్షులతో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, చెరువు సమీపంలో ఒక పార్కు ఏర్పాటు చేస్తే చుట్టూ పచ్చదనంతో బాగుంటుందన్నారు. చెరువును ఒక లేక్ పాయింట్ వ్యూగా ఏర్పాటు చేస్తే స్కూల్ విద్యార్థులు, పర్యాటకులు సెలవు దినంలో ప్రకృతిని ఆస్వాదించేందుకు పిక్నిక్ వస్తారన్నారు. ఇందులో భాగంగానే చెరువు వద్ద పార్కు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ వైద్యనాథ్ పాల్గొన్నారు.

ఎక్స్ అఫీషియో సభ్యులకు వేళాయే!

- ముస్సిపాలిటీలకు సర్క్యులర్ జారీ
- తాండూరు, పరిగి, వికారాబాద్‌లో ఒక్కొక్కటి
- కొడంగల్ సెగ్మెంట్‌లో రెండు మున్సిపాలిటీలు
- కొడంగల్, కోస్గి ఎంపికలో సీఎం నిర్ణయంపై సందిగ్ధత



తాండూరు, జనవరి16 : వికారాబాద్ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలున్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండళ్లకు ఇంకా యేడాది గడువుంది. ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నిక కావడంతో ఎక్స్ అఫీషియో మెంబర్‌ఎన్నిక ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎక్స్ అఫిషియో సభ్యులుగా కోరుకునే మున్సిపాలిటీని ఎన్నుకునేందుకు అవకాశం ఇచ్చారు. కొడంగల్ ఎమ్మెల్యేగా సీఎం రేవంత్‌రెడ్డి తాండూరు ఎమ్మెల్యేగా బుయ్యని మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యేగా రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యేగా గడ్డం ప్రసాద్‌కుమార్‌లు కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేలు తమపరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొనసాగేందుకు మున్సిపాలిటీని లేదా మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి'లో ముందుగానే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే, తాండూరు నియోజక వర్గంలో తాండూరు మున్సిపాలిటీ ఒక్కటే ఉండడంతో అక్కడి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తాండూరు మున్సిపాలిటీని ఎంచుకుంటారు. పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్‌లో అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అవకాశం ఇస్తారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో మాత్రం కొడంగల్, కోస్గి మున్సిపాలిటీలు ఉన్నాయి. మరి సీఎం.. కొడంగల్ మున్సిపాలిటీకి ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా కొనసాగుతారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మున్సిపాలిటీ యాక్ట్ 2019 సెక్షన్ 5(3) ప్రకారంగా ఒక్క మున్సిపాలిటీలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొనసాగే అవకాశముంది. ప్రస్తుతం రెండు మున్సిపాలిటీలో ఏ మున్సిపాలిటీని సీఎం ఎంచుకుంటారు? ఒకవేళ కొడంగల్‌ను ఎంచుకుంటే కోస్గిలో ఎవరికి అవకాశం ఇస్తారని చర్చ సాగుతోంది.

చలో దుబాయ్!



- అసంతృప్త నేతలతో ఎమ్మెల్యే మల్లారెడ్డి టూర్
- 'సర్దుబాటు..దిద్దుబాటు అభియాన్' పేరుతో విహారయాత్రలు!
- అధికారపార్టీ వైపు చూస్తున్న బీఆర్ఎస్ నేతల కట్టడికి శ్రీకారం
- నేడు ఎమ్మెల్యేతో బయలుదేరనున్న మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు

మేడ్చల్‌టౌన్, జనవరి 16: మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో రోజురోజుకు రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి తన పార్టీ నాయకులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నంలో పడ్డారు. ఐదేళ్లుగా పార్టీలో ఉన్న ప్రతికూల, అనుకూల పరిస్థితులను సరిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం విహార యాత్రల తంతుకు శ్రీకారం చుట్టారు. అధికారం ఎటు ఉంటే..అటు వైపే తమ ప్రయాణం.. అంటూ నియోజకవర్గంలో పలు మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీఆర్ఎస్ నేతల మధ్య కొనసాగుతన్న చర్చలు ఎమ్మెల్యేకు వణుకు పుట్టిస్తున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో ఏ హుకుం జారీ చేసినా సై.. అన్న నేతల తీరులో మార్పు చోటు చేసుకోక ముందే విరుగుడు మందును ఇచ్చే ప్రయత్నంలో ఎమ్మెల్యే ఉన్నారు. దీంతో 'సర్దు బాటు...దిద్దుబాటు అభియాన్' అంటూ ఆయన నియోజక వర్గంలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో టూర్లు ఫిక్స్ చేశారు. విహారయాత్రలకు తీసుకెళ్లి అందరికీ దగ్గర కావటానికి శ్రీకారం చుట్టారంటూ ప్రచారం కొనసాగుతోంది. రెండు సంవత్సరాల క్రితం నియోజక వర్గంలోని బీఆర్ఎస్ పార్టీ పరిస్థితిని పరిశీలిస్తే పలు కార్పొరేషన్, మున్సిపల్ చైర్‌పర్సన్లపై సొంత పార్టీ నేతలే అవిశ్వాసానికి దిగిన విషయం విదితమే. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మల్లారెడ్డి నేతలను సర్దిచెప్పి అవిశ్వాస తీర్మానాలను వాయిదా వేయించారు. తిరిగి అవిశ్వాసాలు తెరపైకి రాకుండా అందరికీ సముదాయించేందుకు విహారయాత్రలు ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు, ఛైర్మన్ కుటుంబసభ్యులతో సహా విదేశాలకు వెళ్లి వచ్చారు. అందుకు మల్లారెడ్డి వారికి అన్నివిధాలుగా ఏర్పాట్లు చేశారు. తర్వాత పీర్జాదిగూడ, జవహర్‌నగర్‌కు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి గోవాటూర్ వెళ్లి ఎంజాయ్ చేశారు. ఇక మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లతో ఈనెల 17న బుధవారం చలో దుబాయ్ వారం రోజుల టూర్‌ను ఏర్పాటు చేశారు. దాదాపు నియోజవర్గంలోని అన్నిప్రాంతాల నేతలతో మల్లారెడ్డి విహారయాత్రల కార్యక్రమం ఫిక్స్ చేసుకున్నట్లు బీఆర్ఎస్ నేతలు గుసగుసలాడుకుంటున్నారు.

మేమేం పాపం చేశాం..

ఇదిలా ఉంటే, నియోజక వర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి మల్లారెడ్డి టూర్లకు వెళ్తుండటంతో విహారయాత్రకు వెళ్లేందుకు అవకాశం దక్కని కొందరు నేతలు మేమేం పాపం చేశాం? అంటూ ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గం నేతల మధ్య ఉన్న అసమ్మతి సెగలను చల్లార్చటంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్ఠానం మాల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తే తన కోసం రేయింబవళ్లు కష్ట పడి పనిచేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందుకే నేతలను జాలీ టూర్ తీసుకుపోతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. టూర్ల తంతుతో కొందరు ఎంజాయ్ చేస్తుండగా ...మరి కొందరు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.

నేతలను కట్టడి చేసే ప్రయత్నం

ప్రస్తుతం నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నేతలు అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్న ప్రచారం జోరందుకుంటున్న తరుణంలో విహారయాత్రల అంశానికి ప్రత్యేకత సంతరించుకుంది. ఎమ్మెల్యే నేతలకు మరింత దగ్గరై వారి పరిస్థితులను తెలుసుకుని పార్టీ మారే యోచనలో ఉన్న నేతలకు సర్దిచెప్పేందుకు నడుం బిగించారు. జంగింగ్‌లకు అడ్డుకట్టు వేసేందుకు వ్యూహాత్మకంగా టూర్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వచ్చేంత వరకూ మేడ్చల్ నియోజక వర్గం నుంచి ఒక్కొక్క ప్రాంతానికి చెందిన పార్టీ నేతలను ఎమ్మెల్యే విహారయాత్రలకు తీసుకుపోయే వీలు లేక పోలేదు. వీరిలో పార్టీ విధేయులు కావచ్చు, లేక పార్టీకి దూరం కాదలుచుకున్నవారు ఉండొచ్చని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.



ఘట్‌కేసర్-మర్రిపల్లిగూడ మార్గంలో దట్టమైన పొగమంచులో లైట్లు వేసుకొని వస్తున్న వాహనం

కమ్మేసిన పొగమంచు

ఘట్‌కేసర్/ఘట్‌కేసర్ రూరల్, జనవరి 16 : ఘట్‌కేసర్‌ను మంగళవారం దట్టమైన పొగమంచు కమ్మేసింది, ఉదయం ఆరుగంటల నుంచి ఎనిమిది గంటల వరకు 15 అడుగుల దూరంలో ఉన్నవి కనిపించనంతగా మంచు కప్పేసింది. దగ్గరకు వచ్చేంత వరకు సైతం ఎదుటివారు కనిపించనంతగా మంచు వ్యాపించింది. వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. హెడ్‌లైట్ల వెలుతురులో ప్రయాణం సాగించారు. పొగమంచు తీవ్రతతో రైళ్లు సైతం కొంత వేగ నియంత్రణతో వెళ్లాయి. చెట ఆకులపై, కొమ్మలపై నుంచి మంచుబిందువులు చినుకులు పడ్డట్టుగా రాలాయి.




పొగమంచులో వెళ్తున్న రైలు



ఆకులపై మంచు బిందువులు

BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ

విశ్వనాథ్ - కూకట్‌పల్లి	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఎస్2 నోవ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్	MOVIEMAX మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ACTION PACKED EMOTIONAL ENTERTAINER నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఎస్2 నోవ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్	MOVIEMAX మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

SANKRANTI KING నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఎస్2 నోవ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్	MOVIEMAX మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ఎమ్మెల్యే చొరవతో తీరిన ఆధార్ కష్టాలు

- ప్రత్యేకంగా మూడు కేంద్రాలు
- పోస్టాఫీసులో అదనంగా కౌంటర్లు



తాండూరులో ఏర్పాటు చేసిన కొత్త ఆధార్ సెంటర్

తాండూరు, జనవరి 16: తాండూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఆధార్ కష్టాలు తొలగనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం మూడు తాత్కాలిక సెంటర్లను మంజూరు చేసింది. దీంతో మంగళవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన మూడు సెంటర్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలతో కలెక్టర్ నారాయణరెడ్డి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మూడు ఆధార్ కేంద్రాలను ఏర్పాటుకు ఆదేశించారు. మంగళవారం ఏర్పాట్లు పూర్తి కావడంతో బుధవారం (నేటి) నుంచి కొత్త కేంద్రాల్లో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ఆర్డీవో సూచన మేరకు మున్సిపల్ అధికారులు పాత మున్సిపల్ భవనంలో మూడు గదులను, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్‌ను సమకూర్చారు. మూడు నెలలుగా ఆధార్‌కార్డు అప్‌డేట్, కొత్త నమోదు కోసం పోస్టాఫీస్‌లో ఉన్న ఒక్క ఆధార్ సెంటర్‌తో అవస్థలుపడ్డారు. పొద్దున్నే 4గంటల నుంచి క్యూలో నిలిచిన ఉండే పరిస్థితి ఉండేది. మూడు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడంతో వినియోగదారుల కష్టాలు తీరనున్నాయి. ఈ విషయమై ఆంధ్రజ్యోతి దినపత్రిక మెయిన్ ఎడిషన్‌లో ఆధార్ కష్టాలపై కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌టీయూ రాష్ట్ర సెక్రెటరీ ప్రదీప్‌సింగ్

మేడ్చల్ టౌన్ జనవరి 16: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కనుమ రోజు మంగళవారం మేడ్చల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌టీయూ రాష్ట్ర సెక్రటరీ ప్రదీప్‌సింగ్ తదితరులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌టీయూ రాష్ట్ర సెక్రటరీ ప్రదీపసింగ్

ఈ నెల 22నుంచి ఏకేఆర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత అవగాహన సదస్సు


వికారాబాద్, జనవరి 16:పట్టణంలోని ప్రముఖ శిక్షణ సంస్థ ఏకేఆర్ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 22, 23, 24 తేదీల్లో టెట్, డీఎస్సీ పైన ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ బీవీ.రమణ తెలిపారు. ఈ అవగహన సదస్సుకు కాకినాడకు చెందిన పెడగోజి, పర్స్పెక్టివ్ నిపుణులు దుర్గా ప్రసాద్ హాజరవుతున్నారని ఆయన చెప్పారు. త్వరలో ప్రభుత్వం నిర్వహించబోయే మెగా డీఎస్సీ, డీఎడ్, బీఎడ్, పూర్తి చేసిన అభ్యర్థులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న ఈ సదుస్సును అభ్యర్థులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సదస్సు వివరాలకు 9441022571 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.



దుర్గాప్రసాద్

విద్యుత్ సరఫరాలో మూడు రోజులు అంతరాయం

బొంరాస్‌పేట్, జనవరి 16: మండలంలోని వివిధ విద్యుత్ ఉప కేంద్రాల్లో మూడు రోజుల పాటు మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బొంరాస్‌పేట్ ఏఈ నాగరాజు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 17న బొంరాస్‌పేట్ ఫీడర్, తుంకిమెట్ల, బురాన్‌పూర్, బొంరాస్‌పేట్ క్రషర్ ఫీడర్, బాపల్లితండా ఫీడర్, బురాన్‌పూర్, 18న మెట్లకుంట, ఏర్పుమళ్ల, కొత్తూర్, బాపల్లితండా, మదన్‌పల్లి, బురాన్‌పూర్, సాలిండపూర్, 19న ఈర్లపల్లి ఫీడర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.





చింతామణిపట్నంలో బోనమ్మకు బోనాలు

తాండూరు రూరల్: చింతామణిపట్నంలో గ్రామస్తులు మంగళ వారం గ్రామ దేవత బోనమ్మకు బోనాలు సమర్పించారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమలమ్మ, ఉప సర్పంచ్ విక్రంరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, యువకులు బాలకృష్ణ, నర్సింహులు, మల్లేష్, రాంరెడ్డి, వెంకటయ్యగౌడ్, హరి చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సింహులు గౌడ్, మొగులప్ప, మాన్యప్ప, పి.నర్సప్ప, కుర్వ మల్లప్ప, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కనుల పండువగా గోదాదేవి కల్యాణం

- తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దంపతులు
- వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులు



ఎదులాబాద్‌లో శ్రీమన్నార్ రంగానాయకస్వామి కల్యాణం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 16: ఎదులాబాద్‌లో గోదా సమేత శ్రీమన్నార్ రంగనాయక స్వామి కల్యాణం కనులపండు వగా జరిగింది. ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో గోదాదేవి, రంగనాకయకస్వామి ప్రతిమలను ప్రత్యేకంగా అలం కరించి ప్రతిష్ఠించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కల్యా ణాన్ని వీక్షించారు. స్థానిక ఎమ్మెల్యే చామకూర మలారెడ్డి ఆయన సతీ మణి కల్పనారెడ్డిలు అమ్మవారికి తలం బ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. మాంగళ్యధారణ, అక్షితారోహణ, హారతి కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి తలంబ్రాలను పంపిణీ చేశారు. అనం తరం ఆలయంలో భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పం చ్ సురేష్ ఆయన సతీమణి తులసి, ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచా ర్యులు, గోవిందా చార్యులు, శేషాచా ర్యులు, పురుషోత్తమాచార్యులు, సేనా మాచార్యులు, రఘునాధాచార్యులు, వరప్రసాదాచార్యులు, అచ్యుతాచా ర్యులు, పవనకుమాచార్యులు, ఆదిత్య చార్యులు పాల్గొన్నారు.



తలంబ్రాలు, పట్టువస్త్రాలు తెస్తున్న మల్లారెడ్డి

కనుల పండువగా గోదారంగనాయకుల కల్యాణోత్సవం



స్వామి వారలకు కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కడ్తాల్, జనవరి 16: మక్తమాదారంలోని ప్రసిద్ధ రుక్మిణిసత్య భామ సమేత వేణుగో పాలస్వామి ఆలయంలో మంగళవారం గోదారం గనాయకస్వామి కల్యా ణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మక్తమా దారం, సమీప గ్రామాల భక్తులు తలంబ్రాలతో ఆలయానికి తరలివచ్చారు. అనువంశిక ధర్మకర్త తిరుమల వింజమూరు రామాను జాచార్యుల ఆధ్వర్యంలో అర్చకుడు ఆదిత్యచారి, రంగరాజన్ కల్యాణోత్సవాన్ని జరి పించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ సులోచనసాయిలు, ఎంపీ టీసీలు మంజులచంద్రమౌళి, నాయకులు బొప్పిడి గోపాల్, రంగయ్య, బాల్‌రాజ్, చెన్నయ్య, నారాయణ, నర్సింహగౌడ్, రమేశ్, సుమన్, సాయిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంప్రసాద్

దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

కొడంగల్, జనవరి 16: దేశ సంస్కృతీ సంప్రదాయాలను ఆర్ఎస్ ఎస్, హిందూ వాహిని కార్యకర్తలు కాపాడుకునేందుకు కృషి చేయా లని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ జీ.రాంప్రసాద్ అన్నారు. కొడంగల్ పట్టణంలోని మహాదేవ శివాలయం ఆవరణలో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. భారతమాత చిత్ర పటానికి పూలు వేసి పూజలు నిర్వహిం చారు. అనంతరం సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. యోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన రాముల వారి పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు జగన్మయానందస్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు రాధాకృష్ణ, హిందు వాహిని, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసిన ఎంపీ



రైల్వే జనరల్ మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

వికారాబాద్, (ఆంధ్రజ్యోతి) జనవరి 16: సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను మంగళవారం చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి వ్యక్తిగతంగా కలిసి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని రైల్వే సమస్యలను నివేదించారు. వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గోదంగూడ వద్ద గల అర్చ్ బ్రిడ్జికి గార్డర్స్ పెట్టడంతో స్థానికులు ఇబ్బం దులు పడుతున్న విషయాన్ని ఆయన జనరల్ మేనేజర్ దృష్టికి తెచ్చారు. ప్రత్యామ్నాయ చర్యలపై చర్చించారు. కాగా తాను వివరిం చిన రైల్వే సమస్యలపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారని, పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు.



ఆవులను చూస్తున్న మాజీ హోం మంత్రి మహమూద్ అలీ

సర్దార్‌నగర్ సంతకు మాజీ హోం మంత్రి

షాబాద్, జనవరి 16 : మాజీ హోం మంత్రి మహమూద్ అలీ మండలంలోని సర్దార్‌నగర్ పశువుల సంతను మంగళవారం సందర్శిం చారు. తన పొలం కోసం రెండు ఆవులు కావాలని సర్దార్‌నగర్ మార్కె ట్‌లో తిరిగి ఆవులను చూశారు. మంగళవారం కనుమ కావడంతో మార్కెట్‌లోకి పశువులు తక్కువగా వచ్చాయి. దీంతో మరోసారి వస్తా నని ఆయన చెప్పారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ నర్సింగ్‌రావు, కార్యదర్శి సుజాత, గ్రామస్తులు ఉన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీత, జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మలతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ప్రముఖులను కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, జనవరి 16: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మంగళవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటి వెంకట్‌రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, జూపల్లి కృష్ణారావు, శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, సీఎం సతీమణి గీతారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే హైదరాబా ద్‌లో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రులను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిల నియామకం హర్షణీయం



షర్మిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న అర్జున్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 16: ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల నియామకం హర్షణీయం అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆ పార్టీ అధిష్ఠానం షర్మిల నియామక ప్రకటన అనంతరం ఆయన ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్జున్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. షర్మిలను నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కేసీ.వేణుగోపాల్, సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ఈ సందర్భంగా అర్జున్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

విలువలు పాటించిన నేత జైపాల్‌రెడ్డి

ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి, జనవరి 16: కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్, కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత సూదిని జైపాల్‌రెడ్డి తన జీవిత కాలంలో విలువలతో కూడిన రాజకీ యాలు చేసి ప్రజలకు సేవలందించారని పలువురు నాయకులు అన్నారు. మంగళ వారం జైపాల్‌రెడ్డి 82వ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన రాజకీయ వైతాళికుడని అన్నారు. ఆమనగల్లులోని రాజీవ్ చౌరస్తాలో మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహల ఆధ్వర్యంలో నాయ కులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమా లలు వేశారు. కేంద్రమంత్రిగా, ఎంపీగా జైపాల్‌రెడ్డి దేశానికి, రాష్ట్రానికి, ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవర్గానికి అందించిన సేవలను వారు కొని యాడారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.రాములు, మల్లయ్య, ఖాదర్‌ఖాద్రీ, మానయ్య, జె.యాదయ్య, కృష్ణనాయక్, ఫరీద్, శ్రీకాంత్, మల్లేశ్‌నాయక్, అలీం, శ్రీశైలం, నాజర్, మైసయ్య, సురేశ్, రఫీ, మహేశ్, రాఘవేందర్, రహీమ్, ఖాదర్, యాదయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు. కడ్తాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచ్యానాయక్, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవ ర్నర్ జి.చెన్నకిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జైపాల్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. జిల్లా, మండల నాయకులు చేగూరి వెంకటేశ్, జహంగిర్‌బాబ, లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, మల్లేశ్‌గౌడ్, జగన్, కృష్ణనాయక్, బుచ్చయ్య, శంకర్, బాల్‌రాజ్, బిక్షపతి, రమేశ్, భరత్, శ్రీకాంత్, నర్సింహ పాల్గొన్నారు. తలకొండపల్లి, వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జైపాల్‌రెడ్డి జయంతిని నిర్వహించారు.



ఆమనగల్లులో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, జగన్

మోహన్‌రెడ్డి, అంజయ్య, మహేశ్, అజీం, రవీందర్, చెన్నకేశవులు, రఘు రాములు, వెంకట్రామ్‌రెడ్డి, రమేశ్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

స్ఫూర్తి స్థల్‌ను సందర్శించిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గల స్ఫూర్తి స్థల్‌ను ఎంపీ రాములు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీచంద్‌రెడ్డి, జైపాల్ యాదవ్, బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి, పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, అధికార ప్రతినిధి బాలాజీసింగ్, జైపాల్‌రెడ్డి సోదరులు పద్మా రెడ్డి, మనోహర్‌రెడ్డి, కుమార్, అరవింద్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సీఎం రేవ ంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి సందర్శించి జైపాల్‌రెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజితారెడ్డి, ఎంపీపీ పద్మారెడ్డి, వైస్ ఎంపీపీ అనం తరెడ్డి,



షాద్‌నగర్: జైపాల్‌రెడ్డికి నివాళి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

గూడూరు గోపాల్‌రెడ్డి, టి.వేణుగోపాల్, జి.కేశవులు, సాయిరెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్‌గౌడ్, ఎస్.కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ అపరమేధావి జైపాల్‌రెడ్డి : ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో జన్మించిన జైపాల్‌రెడ్డి రాజకీయాల్లో అపర మేధావిగా పేరుగాంచారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కొనియాడారు. జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా హైదరా బాద్ నెక్లెస్ రోడ్డులో నిర్మించిన స్ఫూర్తి స్థల్ వద్ద జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీలో కీలక వ్యక్తిగా ఎదిగి కేంద్ర మంత్రి పదవులను అధిరోహించిన ఘనత జైపాల్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా సేవలో ఆయన చూపిన బాటలోనే తామంతా నడుస్తామని ఎమ్మెల్యే అన్నారు.

నివాళి అర్పించిన మాడ్గుల నాయకులు

మాడ్గుల: మాడ్గులలో జైపాల్‌రెడ్డి జయంతిని మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలు వేశారు. కేంద్ర మంత్రిగా నియోజకవర్గంలో, రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేశారన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. అనంతరం నగరాని వెళ్లి స్ఫూర్తి స్థల్ వద్ద నివాళి అర్పిం చారు. సర్పంచ్ జంగయ్యగౌడ్, ఎంపీటీసీ పాండుగౌడ్, నాయకులు జం గయ్య, యాదయ్యగౌడ్, మోహన్‌రెడ్డి, అంజయ్య, బాస్కర్, సూదిని వెంక ట్‌రెడ్డి, శరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న మాడ్గుల కాంగ్రెస్ నాయకులు



కడ్తాల్‌లో జైపాల్‌రెడ్డి జయంతి వేడుకల్లో శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు


రాష్ట్రస్థాయి పోటీల్లో చించల్‌పేట్ విద్యార్థి ప్రతిభ

నవాబుపేట, జనవరి 16: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంస్థ నిర్వహించిన 'ఈజ్ ఫార్మల్ స్కూలింగ్ ఇన్ నెసెసరీ ఫర్ సక్సెస్' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో నవాబుపేట మండలం చించల్‌పేట్ గ్రామానికి చెందిన వివేక్ వర్ధన్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. పోటీల్లో 13 రీజియన్‌ల నుంచి మొత్తం 1800 మంది విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ స్థాయిలో 180 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. అందులో వివేక్‌వర్ధన్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. వివేక్ జిల్లాలోని శివారెడ్డిపేట్ బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలలో 7వ తరగతి చదువుతు న్నాడు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళ వారం అభినందించారు. రానున్న రోజుల్లో ఉన్నతాస్థాయికి ఎదగా లని ఆకాంక్షించారు. అదేవిధంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు కాలే శేఖర్, తాలూకా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కార్యదర్శి ప్రభాకర్, చించల్‌పేట్ సెక్టార్ అధ్యక్షుడు మాల శేఖర్, ఏకమామిడి అధ్యక్షుడు లాలయ్య అభినందించారు.



వివేక్ వర్ధన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

క్రీడలతో మానసికోల్లాసం



వెల్జాల్‌లో బహుమతులు అందజేస్తున్న సీఎల్.శ్రీనివాస్

తలకొండపల్లి, జనవరి 16: క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహ సంబంధాలు ఏర్పడుతాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్.శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన వీపీఎల్ క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. వీపీఎల్ వ్యవస్థాపకుడు సీహెచ్ విష్ణు వర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేత టీంకు శ్రీనివాస్ సొంతంగా రూ.10వేలు అంద జేశారు. విన్నర్, రన్నర్లకు విష్ణువర్ధన్ వెండి నాణాలను బహూకరిం చారు. క్రీడాకారులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని శ్రీనివాస్‌యా దవ్ కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ముజుబుర్ రహెమాన్, ఎంపీటీసీ అంబాజి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ రవి, ఉప సర్పంచ్ అజీజ్, నాయకులు వెంకటేశ్, సాయికుమార్, అవినాశ్, గోపాల్, కృష్ణ, ఖయ్యూం, విజయ్‌కుమార్, యాదయ్య, పెంటయ్యగౌడ్, ఆరిఫ్, సుధా కర్, రాఘవేందర్, విజయ్, శేఖర్, శ్రీను, రషీద్, శ్రీశైలం, రాము, లింగం, కృష్ణ, సుల్తాన్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆమనగల్లు: యువత క్రీడల్లో రాణించాలని నల్లగొండ విజిలెన్స్ సీఐ గజ్జె చరమందరాజు, సంఘ సేవకుడు పాపిశెట్టి రాము పిలుపుని చ్చారు. ఆమనగల్లులోని అయ్యప్పకొండ వద్ద ఆమనగల్లు క్రికెట్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. విజేతకు రూ.20వేలను సీఐ రాజు, రన్నర్స్‌కు రూ.10వేలను రాము సమకూర్చి అందజేశారు. క్రీడాకారులకు వ్యక్తిగ తంగా షీల్డ్‌లను బహూకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాల న్నారు. నేటి ఓటమి రేపటి గెలుపునకు నాంది అని అన్నారు. నిర్వాహ కులు, నాయకులు టిల్లు యాదవ్, శివసూర్య, కె.ప్రసాద్, సైదులు, గణేశ్, నరేశ్, అశోక్, గోపి, భాస్కర్, మల్లేశ్, రాజు పాల్గొన్నారు.



కొడంగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

సీఎం సహకారంతో క్రీడాకారులకు నూతనుత్తేజం

- కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు
- కబడ్డీ పోటీల్లో పాల్గొన్న 40 జట్ల క్రీడాకారులు

కొడంగల్, జనవరి 16: సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో క్రీడాకారులకు నూతనుత్తేజాన్ని నింపుతున్నట్లు టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, సర్పంచ్‌లు రమేశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణంరా జు, రెడ్డి శ్రీనివాస్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క బడ్డీ పోటీలను సోమవారం స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం స్టేడియాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, హకీ, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడల్లో పాల్గొనేందుకు యువత ముందుకు రావా లని పిలుపునిచ్చారు. గతంలో కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రా ష్ట్రస్థాయి హకీ పోటీలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఇలాంటి క్రీడా పోటీలు మరెన్నో నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న 40 జట్లు

కొడంగల్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క బడ్డీ పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాలు, కర్ణాటక ప్రాంతానికి చెందిన ప లువురు క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో 40జట్లు పోటీల్లో తలపడగా సెమీఫైనల్, ఫైనల్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు స్థానిక నాయకులు, సీనియర్ క్రీడాకారులు ప్రోత్సా హ బహుమతులు అందిస్తున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బ హుమతి రూ.80వేలు నగదు, ద్వితీయ బహుమతి రూ.50వేలు, తృతీయ బ హుమతి రూ.30వేలు, నాలుగవ బహుమతి రూ.20వేలు నగదుతో పాటు మె మోంటోలు, షీల్డ్‌లు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీఐ రాములు, ఎఐ భరత్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, నాయకులు కేవీ రాజేందర్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుది దశలో ఆన్‌లైన్ ఎంట్రీ

- నేటితో గడువు పూర్తి
- సందేహాలపై స్పష్టత కరువు
- త్వరలో ఊరూ వాడల్లో 'ఇందిరమ్మ' కమిటీలు
- మార్గదర్శకాలు వచ్చాకే ముందుకు
- లబ్ధిదారుల ఎంపికకు ఆదేశాలు ఇవ్వని సర్కార్



తాండూరు, జనవరి 16: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉపయోగపడిన గ్యారెంటీలైన మహలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖా స్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. 2023 డిసెం బరు 28 నుంచి 2024 జనవరి 6వరకు ఈ దరఖాస్తులను వార్డు, గ్రామసభల్లో తీసుకున్నారు. అయితే, 'అభయహస్తం' ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియ తుదిదశకు చేరు కుంది. ఈనెల 17వ తేదీ(నేడు)తో ఈ ప్రక్రియ పూర్తి కానుంది. అయితే తదుపరి చర్యలపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదని అధికారులు చెబుతు న్నారు. ఇప్పటికైతే మున్సిపాలి టీలు, మండలాల వారీగా ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేసి దర ఖాస్తు ఫారాలను భద్రపరిచారు.

సందేహాలపై స్పష్టత ఏది?

గృహజ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతీనెల 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే పథకం, కానీ ఒక్క ఇంట్లో రెండు మీటర్లుంటే, ఇద్దరికీ ఫ్రీ కరెంట్ ఇస్తారా? పట్టణాల్లో ఎక్కువగా అద్దె ఇళ్లల్లో ఉంటారు. వీరిద్దరికీ ఫ్రీకరెంట్ ఇస్తారా? అన్న దానిపై స్పష్టత లేదు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతీనెల రూ.2500 ఆర్థికసాయం, రూ.500లకు గ్యాస్ సిలిండర్‌కు సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబర్ సరఫరా చేస్తున్న కంపెనీ పేరు వివరాలను అడిగారే తప్ప అందులో యజమాని మహిళల, పురుషులా అనేది వెల్లడించలేదు. దీంతో గ్యాస్ బండ మహిళల పేరిట ఉండాలా? పురు షుల పేరిట ఉండాలా? ఆధార్ అప్‌డేట్ కచ్చి తమా? అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తు న్నారు. ఇంట్లో ఒకరి కన్నా ఎక్కువ మంది మహి ళలు ఉంటే వారికి ప్రభుత్వం అందించే రూ.2500 ఆర్థిక సాయం వర్తిస్తుందా? అని అడుగుతున్నారు. రైతుభరోసా పథకం కింద రైతులకు, కౌలు రైతు లకు ఏటా ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు పథకానికి సంబం ధించి రైతుబంధు పొందుతున్న రైతులు ఈ దర ఖాస్తులో నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్న వారు రెండ్రోజుల తర్వాత రైతుబంధు పొందుతున్న వారు సైతం దరఖాస్తులో పేర్కొనడంతో రైతులు సందిగ్ధంలో ఉన్నారు.

ఇందిరమ్మ కమిటీలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆరుగ్యారెంటీలకు వార్డులు, గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీలు వేసే అవకాశాలున్నాయి. కమిటీలో ప్రజాప్రతినిధులు, నాయకులు వుండే అవకాశాలున్నాయి.

ఎంపికలో అడ్డంకులు

ఐదు గ్యారెంటీలలో లబ్ధిదారుల ఎంపిక విష యంలో ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వా ల్సివుంది. ప్రభుత్వం ప్రజల సందేహాలపై స్పష్టత ఇస్తే గానీ అధికారులు ముందుకు వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. ఇంటింటా సర్వే వుంటుందా? లేదా ఆన్‌లైన్ ఎంట్రీ ఆధారంగానే ఎంపిక చేస్తారా? అనే సందేహాలు ఉన్నాయి. అధికారులు మాత్రం వడపోత కార్యక్రమం కచ్చి తంగా ఉంటుందని చెబుతున్నారు. ఈనెల 17తర్వాతే స్పష్టమైన మార్గదర్శకాలు వచ్చే అవ కాశాలు కనిపిస్తున్నాయి.

ఆనందోత్సాహంతో సంక్రాంతి సంబురాలు




కొడంగల్: ఓం శాంతి భవనంలో వేసిన రంగురంగుల ముగ్గు



పరిగిలో పతంగులతో మహిళలు



మేడ్చల్: గుండ్లపోచంపల్లిలో గాలిపటాలు ఎగురవేస్తున్న మాజీ సర్పంచ్ ఈశ్వర్



పూడూరు: కంకల్‌లో ముగ్గు వేస్తున్న మహిళలు

మేడ్చల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తెలుగు ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకునే పర్వదినాల్లో ఒకటైన సంక్రాంతి పండుగను సోమవారం మేడ్చల్ జిల్లాలో ప్రజలు ఆనందోత్సాహంతో నిర్వహించారు. మంగళవారం కనుమ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఇళ్ల ముందు మహిళలు అందమైన ముగ్గులు వేశారు. వాటిలో గొబ్బెమ్మలు పేర్చి నవధాన్యాలతో అందంగా తీర్చిదిద్దారు. సోమవారం తెల్లవారుజామునే ఇళ్ల ముందు పాలుపొంగించి చిన్నారులకు దిష్టి తీశారు. సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేశారు. పండుగ వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మేడ్చల్ మార్కెట్‌లో గాలిపటాలు, మాంజాల కోసం చిన్నారుల సందడి నెలకొంది. మేడ్చల్ నుంచి వివిధ పార్టీల నేతలు పెద్దఎత్తున ఆంధ్రాకు తరలివెళ్లారు. పలువురు ఆంధ్రాలోని వివిధ ప్రాంతాలకు స్నేహితుల ఇళ్లలో సంక్రాంతి వేడుకలో పాల్గొన్నారు.



వికారాబాద్: వికారాబాద్‌లో సీతారాముల ముగ్గు

వికారాబాద్: వికారాబాద్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఆది, సోమ, మంగళవారాలు మూడు రోజుల పాటు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. పిండి, తీపి వంటకాలు మాంసాహార పదార్థాలు ఆరగించారు. పిల్లలు, యువత పతంగులు ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు. మహిళలు, యువతులు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి సంబరాలు చేసుకున్నారు. పల్లెలు, పట్టణాలు పండుగ శోభ సంతరించుకుంది. వికారాబాద్ నియోజకవర్గంలో గాలి పటాలలతో యువత సందడి చేశారు.

శామీర్‌పేట: తూంకుంట మున్సిపల్‌లో సోమవారం సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులు, చిన్నారులు అత్యంత ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేశారు. కొందరు యువకులు సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకుని గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో మాసహిత సత్యనారాయస్వామి ఆలయాలతో పాటు మండలం, తూంకుంట మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఆనందోత్సవాలతో సంక్రాంతి పూజలు నిర్వహించారు.

తాండూరు: తాండూరులో సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. తాండూరు మండలం సంగెంకలాన్ సర్పంచ్ మేఘనాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబం గత 20ఏళ్లుగా మకర సంక్రాంతి రోజు ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజను అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించారు. యువకులు పతంగులు ఎగురవేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అభిమానులు గాలిపటాలపై చిత్రపటాలను వేసి ఎగరవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



తాండూరులో అయ్యప్ప మహాపడిపూజ

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు

శామీర్‌పేట, జనవరి 16: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం శామీర్‌పేట, మండలంలోని వివిధ ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవానిరామలింగేశ్వర్‌స్వామి ఆలయంలో ప్రధానార్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకం చేశారు. అదేవిధంగా శామీర్‌పేట శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం, కట్టమైసమ్మ ఆలయం, అలియాబాద్ చౌరస్తాలోని రత్నాలయ వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీర

అన్నదానం చేశారు.

పరిగి: పరిగి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగను వైభవంగా నిర్వహించారు. పరిగి, దోమ, కులకచర్ల, పూడూర్ మండలాల్లోని ఆయాగ్రామాల్లో మహిళలు ఉదయాన్నే రంగురంగుల ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. నవధాన్యాలు పోసి రేగిపండ్లు, జీడిపండ్ల మధ్యలో గొబ్బెమ్మలను పెట్టి సంక్రాంతి పండుగను నిర్వహించుకున్నారు. యువకులు, పిల్లలు గాలిపటాలు ఎగురవేశారు. ఇళ్లలో పిండివంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి రోజంతా సందడిగా గడిపారు.

పూడూరు: గ్రామాల్లో మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. యువకులు డీజేలు పెట్టుకుని నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ పతంగులు(గాలిపటాలు) ఎగురవేస్తూ పండుగను సంబురంగా జరుపుకున్నారు.

కొడంగల్/కొడంగల్ రూరల్: సంక్రాంతి పండుగను కొడంగల్ మండలంలోని అన్నీ గ్రామాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. అదేవిధంగా టేకుల్ కోడ్ గ్రామంలో మహిళలు తమ ఇళ్ల ముందు అందమైన ముగ్గులువేసి ఆకట్టుకున్నారు.

మోమిన్‌పేట్: మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం ఉదయాన్నే ఇళ్లను శుభ్రం చేసి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. అందులో గొబ్బెమ్మలు పెట్టి పాడి పంటలైన గోధుమ, జీడీ పండు, వేరుశనగ, నేరేడు నవధాన్యాలను, చెరుకు గడలు పెట్టి ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నారులు, యువకులు గాలిపటాలు ఎగరవేస్తూ పోటీపడ్డారు. మంగళవారం కనుమ పండగ సందర్భంగా మాంసం, చికెన్ దుకాణాల దగ్గర ప్రజలు గుమిగూడారు. ఇళ్లలో పిండివంటకాలు చేసుకున్నారు.

నవాబుపేట: సంక్రాంతి పండగను నవాబుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇంటి ముందు రంగు, రంగుల ముగ్గులను ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నారులు, యువకులు గాలిపటాలను ఎగరవేస్తూ పోటీలుపడ్డారు.

కులకచర్ల: కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో సంక్రాంతి పర్వదినాన్ని వైభవంగా జరిపారు. ఉదయాన్నే ఇళ్ల ముందు మహిళలు రంగు, రంగుల ముగ్గులు వేసి పెడతో గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. తీపి వంటకాలు తయారు చేసి భోజనం చేశారు. మంగళవారం కనుమ సందర్భంగా కరిని ప్రజలు



కొడంగల్: గాలిపటాలు ఎగరవేస్తున్న చిన్నారులతో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్



మోమిన్‌పేట్: టేకులపల్లిలో గాలిపటాలు ఎగరవేస్తున్న హనుమాన్ యువజన సంఘం సభ్యులు

జరుపుకున్నారు. ఉదయం నుంచే మాంసం, చికెన్ దుకాణాల వద్ద గుమిగూడారు. గ్రామాల్లో చిన్నారులు, యువకులు గాలిపటాలు ఎగరవేస్తూ కనిపించారు. చాలా గ్రామాల్లో పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ధారూరు: గ్రామాల్లో సోమ, మంగళవారాలలో సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లముందు వివిధ రకాల ముగ్గులు వేసి, ముగ్గుల మధ్యలో పేడతో చేసిన గొబ్బెమ్మలను పెట్టి నవ ధాన్యాలు పోశారు.

బషీరాబాద్: మండలంలో ఇంటింటా మహిళలు ఇళ్లలో పిండి వంటలు చేస్తూ కనిపించారు. ఊరురా ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేస్తూ సందడిగా కనిపించారు..

యాలాల: యాలాల మండలంలో సంక్రాంతి పండుగను సోమవారం ఘనంగా జరిపారు. మహిళలు, యువతులు కొత్త బట్టలు ధరించి, ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులువేసి, గొబ్బెమ్మలతో అలంకరించారు. పిండి వంటలు చేసుకొని ఆరగించారు. రెండు రోజులుగా యువకులు గాలిపటాలను ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు.



యాలాల: రాస్నంలో ముగ్గువేస్తున్న యువతి



పరిగిలో ఓ ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ



కొడంగల్ రూరల్: టేకులకోడ్‌లో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు



శామీర్‌పేటలో సంక్రాంతి ముగ్గు వేస్తున్న బాలిక

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి

తాండూరు రూరల్, జనవరి 16: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి నర్సింహులు మాదిగ ఆధ్వర్యంలో తాండూరు మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తేనే మాదిగ, ఉప కులాల ప్రజలకు విద్య, ఉద్యోగం, రాజకీయ సంక్షేమ పథకాల్లో అందరికీ సమాన అవకాశాలు వస్తాయని అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంస్థాగతంగా నిర్మాణం చేయడానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో త్వరలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరుగుబోతుందని తెలిపారు. అనంతరం తాండూరు మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ తాండూరు మండల అధ్యక్షుడిగా ఎల్. శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఆర్.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జి.జగదీష్, ఎం.పరుశురాం, ప్రధాన కార్యదర్శిగా బి.దాస్, కార్యదర్శులుగా ఎం.వంశీకుమార్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్, సిద్ధు, గోపాల్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి జి.ప్రవీణ్, ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు స్వామిదాస్, మహేందర్, కార్యదర్శి ఆర్.అంజి, ఎంఎస్‌ఎఫ్ మండల కన్వీనర్ కె.వెంకట్, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



కులకచర్ల: ఇప్పాయిపల్లిలో బహుమతి అందుకుంటున్న విజేత జట్టు



బొంరాస్‌పేట్: యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు



బొంరాస్‌పేట్: బహుమతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు

కులకచర్ల, జనవరి 16: యువకులు క్రీడల్లో రాణించాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఇప్పాయిపల్లిలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని గత రెండు రోజులుగా గ్రామ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడల్లో 33జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి షాద్‌నగర్ జట్టుకు రూ.20వేలు, ద్వితీయ బహుమతి ఇప్పాయిపల్లి జట్టుకు రూ.10వేలు, తృతీయ బహుమతి రాంపూర్ జట్టుకు రూ.5వేలు అందించారు.

బొంరాస్‌పేట్: మహంతీపూర్ సర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు అంజి యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా చౌదర్‌పల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, ఎంపీటీసీ నారాయణరెడ్డి, భీమారాజ్, కుర్మయ్య, యువజన నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమ: బాస్‌పల్లి సర్పంచ్ పద్మశ్రీనివాస్, శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో ఆరు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో రైసింగ్ స్టార్స్ జట్టు.. సూపర్ కింగ్స్ జట్టుపై 19 పరుగుల తేడాలో విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.6వేలు, రన్నరప్ జట్టుకు రూ.3వేలు నగదు అందజేసి క్రీడాకారులను అభినందించారు.



దోమ: గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేస్తున్న బాస్‌పల్లి గ్రామస్తులు

WANTED

★ REQUIRE MR/ASM/BDO FOR MUMBAI BASED REPUTED GAHARWAR PHARMA COMPANY SHARE RESUME ON WHATSAPP - 9246470903 AJH-011

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డికి ఘన నివాళి

వికారాబాద్, జనవరి 16: కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి జయంతిని మంగళవారం జిల్లా రెడ్డి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొండ బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో వారు జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు మోహన్‌రెడ్డి, శరణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దివాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరిగి: జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పరిగి: కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్.జైపాల్‌రెడ్డి 82వ జయంది వేడుకలను మంగళవారం పరిగిలో జరుపుకున్నారు. పరిగిలోని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలవాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.పరశురాం రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి, తెలంగాణ కోసం జైపాల్‌రెడ్డి చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శులు కె.హన్మంత్‌ముదిరాజ్, అక్బర్, నాగులపల్లి రామకృష్ణ, అనెం అంజనేయులు, నాయకులు రియాజ్, సర్వర్, బాలు, తావుర్యా, రామకృష్ణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్: జైపాల్ రెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

జినుగుర్తి మాజీ సర్పంచ్ మృతి



ఏసి రెడ్డి(ఫైల్)

తాండూరు రూరల్, జనవరి 16: జినుగుర్తి గ్రామ మాజీ సర్పంచ్, సింగిల్ విండోస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల ఏసీ రెడ్డి సోమవారం రాత్రికి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఏసీ రెడ్డి గతంలో జినుగుర్తి సమకార సంఘం చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య పట్లోళ్ల పద్మమ్మ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. కుమారుడు పట్లోళ్ల రాంలింగారెడ్డి టీఆర్ఎస్ హయాంలో మండల రైతు సమన్వయ సమితి సమితి అధ్యక్షులుగా కొనసాగారు. యేషిరెడ్డి అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామంలో జరిగాయి. ఆయన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తమ్ముడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, తండ్రి విఠల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్పలు

శామీర్‌పేట, జనవరి 16: తూముకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో అయ్యప్పస్వాములు శబరిమలైకి బయలుదేరారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలకు వెళ్లారు. 41 రోజులు దీక్ష చేపట్టి స్వాములు బాలింగ్ నాగేశ్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కొత్తపేట నవీన్‌రెడ్డి, పన్నాల వీరారెడ్డి, కట్ట పృథ్వీకాంత్‌రెడ్డి, బొల్లబోయిన రాజు, నీరుడి శ్రీకాంత్, పిన్నింటి జైపాల్‌రెడ్డి, సాయి గౌడ్, కొండ మణిగౌడ్, శ్రీకంఠ స్వాములకు సత్యంగురుస్వామి ఇరుముడులు కట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త రాజ్‌మోమన్, స్థానిక నాయకులు తలగామ దర్శన్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

మేడ్చల్‌టౌన్, జనవరి 16: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలు మేడ్చల్, బొంరాస్‌పేట్ మండలాల పరిధిలో చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లంపేట గ్రామ నివాసి సైదులు సోమవారం తన బైక్‌పై మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఎల్లంపేట శివారులోని సంగం హెల్త్ కేర్ పరిశ్రమ సమీపంలో జాతీయ రహదారిపై వెనుకనుంచి వస్తున్న కారు బలంగా ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న సైదులు పడిపోయి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బొంరాస్‌పేట్: మండల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. బొంరాస్‌పేట్‌కు చెందిన వినయ్‌కుమార్(45) బురాన్ పూర్‌కు చెందిన బంధువు మృతిచెందగా అంత్యక్రియలకు హాజరై తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో అతడి బైక్‌ను కారు ఢీకొంది. దీంతో వినయ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

దోమ, జనవరి 16: కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తిచెంది ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని గూడూరులో చోటుచేసుకుంది. కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామానికి చెందిన వడ్డె రామాంజనేయులు(38) గూడూరు గ్రామానికి చెందిన వడ్డె తిరుమలమ్మ, రాములు దంపతుల కూతురును 15సంవత్సరాల కిందట ప్రేమపెళ్లి చేసుకొని అత్తింట్లోనే ఉంటున్నాడు. మూడు సంవత్సరాల నుంచి కుటుంబంలో తరచూ గొడవలు తలెత్తాయి. ఈ క్రమంలో ఈనెల 15న మేకల విషయంలో తన భార్య అలవేలు, అత్తామామలు తిరులమ్మ, రాములు, బావమరిది నర్సింహులు తన కొట్టారని రామాంజనేయులు తన తండ్రి కిష్టప్పకు ఫోన్‌లో తెలిపాడు. అనంతరం మనస్తాపం చెంది సమీపంలో మంగళవారం ఉదయం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామాంజనేయులు మృతికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి కిష్టప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.

పురుగుల మందు తాగి మరొకరు..

ధారూరు, జనవరి 16: ఓ వ్యక్తి పురుగుల మందు తాగి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని మోమిన్‌కుర్దు గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపిన ప్రకారం.. మోమిన్‌కుర్దు గ్రామానికి చెందిన బంటు చిన్న నర్సింలు(45) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 14న మద్యం తాగి వచ్చిన నర్సింలు భార్య బాబమ్మను డబ్బులు ఇవ్వాలని కోరగా ఆమె ఇవ్వలేదు. దీంతో నర్సింహులు మనస్తాపం చెందిన అర్ధరాత్రి పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబసభ్యులు గమనించి 108 వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నర్సింహులు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య బాబమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తక్కువ రోజుల్లో ఎక్కువ డబ్బులు ఆశజూపి..

● ప్రజలను మోసం చేస్తున్న భార్యాభర్తల అరెస్ట్

రాయపోల్, జనవరి 16: ఫైనాన్స్ పేరుతో తక్కువ రోజుల్లో ఎక్కువ డబ్బులు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్న భార్యాభర్తలను అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట జిల్లా బేగంపేట ఎస్ఐ అరుణ్ తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు అయిన భాగవతం శివశంకర్, భాగవతం శశికళలు ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ దంపతులు 2022 జనవరి సంవత్సరంలో శామీర్‌పేట్ నిధి లిమిటెడ్‌ను అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారు. గజ్వేల్, సిద్దిపేట, ముతంగి, కందుకూరు, దేవరకొండ, నల్గొండలో చిట్టీలు నిర్వహిస్తూ, ఋణాలు ఇప్పిస్తామని నమ్మిస్తూ రెండు స్కీములను చెబుతూ వచ్చారు. ఎవరైనా కొంత అమౌంట్ కడితే 45రోజుల తర్వాత అందుకు వాళ్ళు కట్టిన దానికి పదిరేట్లు నగదు ఇస్తామని, నేరుగా వారి బ్యాంక్ అకౌంట్‌లో వేస్తామని చెప్పారు. ఎవరికైనా రుణాలు కావాలంటే వారికి కావాల్సిన రుణాలకు బాండ్ పేపర్‌పై రాసుకొని డబ్బు కకట్టుకుంటే ఇల్లు, స్థలాలు వారి కంపెనీ పేరుపై బదిలీ చేయించుకుంటున్నారు. దీంతో బాధితుల్లో ఎల్కల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ, ఇంటేనుక నరసవ్వ, పిట్ల చిన్న వెంకటయ్య, మర్కంటి రాజు, దోనేపల్లి లింగం ఉన్నారు. వీరి దగ్గర మొత్తంగా రూ.2లక్షల 60వేలు తీసుకుని అందుకు పదిరెట్లు 45రోజుల తర్వాత ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారు. బాధితులు బేగంపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివశంకర్, శశికళను అరెస్టు చేసి వారిద్దరి దగ్గర శామీర్‌పేట్ నిధి లిమిటెడ్‌కి సంబంధించిన రికార్డులను, బాండ్‌లను, స్టాంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

ఒకేరోజు ఆరిళ్లలో చోరీ

తాండూరు, జనవరి 16: పట్టణంలోని గ్రీన్‌సిటీ కాలనీలో సంక్రాంతి పండుగ వేళ దొంగలు రెచ్చిపోయారు. తాళం వేసి ఊరెళ్లిన వారి ఇళ్లను టార్గెట్ చేశారు. ఏపీలోని ఏలూరుకు చెందిన రాఘవ తాండూరులో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండక్కి కుటుంబసభ్యులతో కలిసి స్వగ్రామానికి వెళ్లాడు. ఇంట్లో అరకిలో వెండితో పాటు రూ.18వేల చిట్టి చోరీకి గురైనట్లు సమాచారం. అదేవిధంగా శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో అరతులం బంగారం రూ.20వేల నగదు పోయినట్లు తెలిపాడు. మరో నాలుగు ఇళ్లలో చోరీలు జరగగా ఆయా ఇళ్లలో వస్తువులను దొంగలు చిందరవందరగా పడేశారు. తాళాలు విరగొట్టి ఉండడంతో స్థానికులు ఇంటి యజమానులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

హత్యా ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



వికారాబాద్: హత్యాస్థలంలో పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, జనవరి 16: మండలంలోని పులుమద్ది గ్రామశివారులో గుర్తు తెలియని మహిళను హత్య చేసి, మృతదేహానికి నిప్పటించిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటనా స్థలాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచిన మృతదేహాన్ని ఎస్పీ కోటిరెడ్డి పరిశీలించారు. టెక్నికల్, సీసీఎస్, ఘటనాస్థలంలో లభించిన ఆధారాలు, ఇతర సమాచారం ఆధారంగా మృతురాలిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు తెలిసిన వారు సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వెల్లడించారు.

యాలాలలో కోడిపందాలు

● తొమ్మిది మంది అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితులు

యాలాల, జనవరి 16: సంక్రాంతి పండుగ వేళ కోడి పందాలు నిర్వహిస్తున్న తొమ్మిది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటన సోమవారం బెన్నూరు గ్రామ పరిధిలోని కాగ్నా వాగు శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం.. బెన్నూరు గ్రామ కాగ్నా పంపు హౌస్ సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్, ఏఎస్ఐ యాదయ్యలు అక్కడి వెళ్లి వారి పట్టుకున్నారు. తొమ్మిది మందిని అరెస్టు చేసి, 8సెల్ ఫోన్లు, రూ.16,320ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.